PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 158 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- గురువారం 05 జూన్ 2025

కాంగ్రెస్ చేతకాని తనమే కారణం: కిషన్ రెడ్డి




ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ




# హామీ ఏం రాలే..

☛డీఏలు, పెండింగ్ బిల్లులు, పీఆర్సీ, సీపీఎస్ రద్దుపై స్పష్టత లేదు☛నేటి మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తాం☛ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత : ఉప ముఖ్యమంత్రి భట్టి☛ప్రభుత్వంపై మాకు నమ్మకముంది☛సమస్యలు పరిష్కరించకుంటే కార్యాచరణ చేపడతాం : ఉద్యోగ జేఏసీ చైర్మెన్ జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ శ్రీనివాసరావు☛మంత్రివర్గ ఉపసంఘం, అధికారుల కమిటీ, ఉద్యోగ జేఏసీ సమావేశం



**హైదరాబాద్,జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ఉద్యోగ జేఏసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రితో పాటు అధికారుల కమిటీ సభ్యులూ పలుమార్లు సమావేశాలను నిర్వహించారు. సమస్యలు వినడమే తప్ప అవి పరిష్కారం కావడం లేదు. తాజాగా బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్ భట్టి విక్రమార్క నేతృత్వంలో ఉద్యోగ జేఏసీతో సమావేశాన్ని నిర్వహించారు. సుమారు రెండుగంటలపాటు సమస్యలపై మళ్లీ చర్చించారు. ఉద్యోగ జేఏసీ నాయకులు మరోసారి సమస్యల గురించి వివరించారు. కానీ మంత్రివర్గ ఉపసంఘం సమస్యలకు సంబంధించి ఎలాంటి హామీ ఇవ్వకపోవడం గమనార్హం. రాష్ట్రంలో ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో ఎన్ని డీఏలను ప్రభుత్వం ప్రకటిస్తుందో స్పష్టమైన హామీ ఇవ్వలేదు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సుమారు రూ.11 వేల కోట్లు

వివరాలు 2లో

## బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి



# విజయోత్సాహంలో ఘోర విషాదం

☛ఆర్‌సిబి విజయోత్సవ సభలో అపశృతి☛చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట☛ఘటనలో పదిమంది మృతి....50మందికి గాయాలు☛భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట☛కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన బెంగళూరు పోలీసులు☛బెంగుళూరు చేరుకున్న ఆర్‌సిబి జట్టుకు డిప్యూటి సిఎం స్వాగతం







**బెంగళూరు,జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌సిబి విజయోత్సాహంలో విషాదం చోటు చేసుకుంది. క్రికెటర్ల విజయోత్సవాతన్ని కళ్లారాచూడాలని తరలివచ్చిన అభిమానుల తోపులాట తొక్కిసలాటకు దారితీసింది. ఈ క్రమంలో పదిమంది మృత్యువాతపడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట జరిగింది. చిన్నస్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియంలోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను పోలీసులు నియంత్రించలేక

వివరాలు 2లో

## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

☛కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు☛గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత



**జోగులాంబ జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్

వివరాలు 2లో




## రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

☛కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు
☛ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,4(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ఎంఎల్ సి కవిత ప్రశ్నించారు. ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని

వివరాలు 2లో

## నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

☛మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం
☛లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి



**ఖమ్మం,4(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరులో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో

వివరాలు 2లో

# సమాజానికి దిక్సూచి జర్నలిజమే..!

●కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునహరి శేషు....●విజయవంతమైన జర్నలిస్టుల శిక్షణా శిబిరం
●వృత్తి నైపుణ్యంపై క్లాస్ బోధించిన కేయూ జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నర్సింహరాములు




**వరంగల్, జూన్ 04(పిసిడబ్ల్యూ ప్రతినిధి):** సమాజానికి దిక్సూచి జర్నలిజమేనని జర్నలిజం వృత్తి ఏంతో బాధ్యతాయుతమైనదని కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్, రాజకీయ విశ్లేషకులు తిరునహరి శేషు అన్నారు. సీనియర్ జర్నలిస్టులు జక్కుల విజయ్ కుమార్, జన నిర్ణయం ఎడిటర్ దామెర రాజేం దర్ కో-ఆర్డినేటర్లుగా నిర్వహించిన జర్నలిస్టుల శిక్షణా శిబిరం బుధవారం కాశీబుగ్గ స్కాలర్స్ పబ్లిక్ స్కూల్ జరిగింది. ఈ సందర్భంగా తిరునహరి శేషు హాజరై ప్రారంభోపన్యాసం చేశారు. పాలకులకు, ప్రజలకు వారధిగా పత్రికలు ఉండే క్రమంలో జర్నలి స్టులు బాధ్యతతో ముందుకు సాగాలని అన్నారు. సమాజంలో మరుగనపడ్డ సమస్యలను, వివిధ అంశాలను వెలికితీయడంలో జర్నలిస్టు తమదైన శైలిలో ముందుకు సాగడం అభినందనీయ మన్నారు. సోషల్ మీడియా ప్రభావం పేరుగుతున్న నేపథ్యంలో నేటితరం జర్నలిస్టులు మరింత అప్రమత్తంగా ఉండటంతోపాటు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి శిక్షణా శిబిరాలు భవిష్యత్తులో కొనసాగించాలని అన్నారు.




నిర్వాహకులను అభినందించారు.

### వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి: కేయూ జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నర్సింహరాములు

మారుతున్న కాలానికనుగుణంగా జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని కేయూ జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నర్సింహరాములు అన్నారు. వార్తలు, స్టోరీలు, వార్తాసేకరణ, శీర్షికలు, లీడ్, సూపర్ లీడ్, వాక్య నిర్మాణం తదితర అంశాలపై ఈ క్లాసులో చర్చించారు. జర్నలిజం పరిణామా క్రమాన్ని వివరించారు. పత్రికా రంగంలో నాటికి నేటికి వచ్చిన మార్పులను, ఆ మార్పులకనుగుణంగా నేటితరం జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, వివిధ మండలాలు, ప్రాంతాల నుంచి నుంచి వర్కింగ్ జర్నలిస్టులు హాజరై శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. స్కాలర్స్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వెంకటరత్నం, పి. సురేందర్, కిరణ్, స్వామిదాస్, ఆర్. శ్రీనివాస్, శంకర్, కె. వెంకన్న ,రాజేందర్, రవి కుమార్, సాయి, సందీప్, వెంకటేశ్వర్లు, గణేష్, మధు, నరేష్, యాకూబ్, కె. రాజేందర్, పి. శ్రీనివాస్, సుమన్, రాణా ప్రతాప్, తరుణ్ తేజ్, మోహన్, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

● మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పున పరిహారం



**న్యూఢిల్లీ,జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):**బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన దుర్ఘటన హృదయ విదారకమైన దని, ఈ కష్ట సమయంలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. దీంతోపాటు- మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు. బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ వేడుకల్లో జరిగిన తొక్కిసలాట భయానక దృశ్యాల్ని మిగిల్చి ంది. ఈ ఘటనలో ఇప్పటివరకు 11 మంది మరణించారు. ఈ విషాదకర ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా స్పందించారు. మేము ఊహించలేని విధంగా జనాలు వచ్చారని సీఎం అన్నారు. స్టేడి యం సామర్థం 35,000 మంది కాగా, అనూహ్యంగా రెండు నుంచి మూడు లక్షల మంది హాజరయ్యారని వెల్లడించారు.

## కాంగ్రెస్ చేతకాని తనమే కారణం: కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,4(పిసిడబ్ల్యూ న్యూస్):**బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, పోలీసుల వైఫల్యమే కారణమని మండిపడ్డారు. ఆర్సిబి విక్టరీ పరేడ్‌సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు వస్తారని తెలిసి కూడా తగిన ఏర్పాట్లు- చేయకపోవడం దారుణమన్నారు. అభిమానులను నియంత్రిం చలేక పోయామని ఆ రాష్ట్ర సిఎం, డిప్యూటీ- సిఎం ప్రకటిం చడం వారి చేతకాని తనానికి నిదర్శనమని ఆయన విమర్శలు చేశారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతించాలని కోరుకుంటు-న్నానని.. ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కిషన్ రెడ్డి అన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు పుస్తాకాల పంపిణీ

● జూన్ రెండో వారానికి పంపిణీ పూర్తి

● ఇంటర్ బోర్డు ప్రకటన

**హైదరాబాద్,4(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులకు పుస్తకాల పంపిణీపై ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి పాఠ్య పుస్తకాల ముద్రణ, పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయిందని తెలిపింది. మొదటి సంవత్సర విద్యార్థులకు తెలుగు అకాడమీ ద్వారా పాఠ్య పుస్తకాల ముద్రణ పూర్తయిందని వెల్లడించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పుస్తకాల పంపిణీ ఇప్పటికే ప్రారంభం కాగా, జూన్ మొదటి వారంలో పంపిణీ పూర్తి అవుతుందని స్పష్టం చేసింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పుస్తకాల ముద్రణ తుది దశలో ఉందని పేర్కొంది. జూన్ మొదటి వారంలోపుగా ముద్రణ పూర్తవుతుందని.. 2024-25 సంవత్సరానికి వినియో గించగా మిగిలిన పుస్తకాలను అవసరమైన చోట్ల పంపిణీ చేస్తున్నామని తెలిపింది. జూన్ మధ్య నాటికి 100 శాతం పుస్తకాల పంపిణీ పూర్తి చేస్తామని.. విద్యా ర్థులకు సకాలంలో పుస్తకాలు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేసింది. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ కాలేజీలు సోమవారం తెరుచుకోనున్నాయి. ఈ ఏడాది నుంచి విద్యా సంవత్సరం సమయాల్లో ఇంటర్ బోర్డు మార్పులు తీసుకొ చ్చింది. ప్రతి సంవత్సరం జూన్ 1 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుండగా ఈ ఏడాది ఏప్రిల్ 1నే ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుంచి 23 వరకు తరగతులు నిర్వహించి, ఆపై వేసవి సెలవులు ఇచ్చారు. తిరిగి 2025-26 విద్యా సంవత్సరం పునఃప్రారంభం కానుంది. ఈ సంవత్సరం నుంచే కొత్తగా ఎంబైపీసీ చదివే అవకాశం విద్యార్థులకు కల్పించారు.




# హామీ ఏం రాలే..

(మొదటి పేజీ తరువాయి)

వివిధ రకాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని ఎలా విడుదల చేస్తారో, ఎప్పటిలోగా చెల్లిస్తారో ప్రకటించలేదు. 2023, జులై ఒకటి నుంచి పీఆర్సీ అమలు కావాలి. ఆ నివేదిక ఎప్పుడు వస్తుందో, ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టంగా ప్రకటించలేదు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమలు చేస్తామంటూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దానిపైనా ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఆర్థిక సమస్యలతోపాటు ఆర్థికేతర సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం నుంచి హామీ రాలేదు. ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందనీ, వాటిని గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్న హామీని మాత్రమే భట్టి విక్రమార్క ఇవ్వడం గమనార్హం. దీంతో ఉద్యోగ సంఘాల నాయకులు కొంత అసంతృప్తికి గురయ్యారు. కనీసం డీఏల గురించైనా స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో ఈ సమావేశాన్ని నిర్వహించడంలో ఆంతర్యమేంటో అర్థం కాలేదంటూ వారు అసహనం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం, అధికారుల కమిటీ, ఉద్యోగ జేఏసీ సమావేశాన్ని నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, అధికారుల కమిటీ చైర్మెన్, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి, సీసీఎల్‌ఏ నవీన్ మిట్టల్, సభ్యులు లోకేష్‌కుమార్, కృష్ణభాస్కర్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జీఏడీ ముఖ్యకార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, కోచైర్మెన్లు చావ రవి, జి సదానందంగౌడ్, వంగ రవీందర్‌రెడ్డి, పి మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ సెక్రెటరీ జనరల్స్ పుల్గం దామోదర్‌రెడ్డి, ముజీబ్ హుస్సేనీ, ఎ సత్యనారాయణ, నాయకులు ఎ వెంకట్, కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, బి శ్యామ్, కటకం రమేశ్, సిహెచ్ అనిల్‌కుమార్, తరాల జగదీశ్, కృష్ణయాదవ్, సి జగదీశ్, ఎండీ అబ్దుల్లా, మణిపాల్‌రెడ్డి, యాదగిరి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

**క్యాబినెట్‌లో నివేదిక సమర్పిస్తాం.. పరిష్కారం కనుగొంటాం : భట్టి**

ఉద్యోగుల సమస్యల పరిష్కారం తమ బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగుల సమస్యలపై గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో నివేదికను సమర్పిస్తామనీ, పరిష్కారం కనుగొంటామని చెప్పారు. సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలనే మంత్రివర్గ ఉపసంఘం, అధికారుల కమిటీని సీఎం రేవంత్‌రెడ్డి నియమించారని గుర్తు చేశారు. సమస్యలపై అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొన్నేండ్లుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయామని అన్నారు. ఎక్కువ కాలం వాటిని పెండింగ్‌లో ఉంచకుండా, పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని వివరించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములని చెప్పారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నింటితోపాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే ఈ సమావేశాన్ని నిర్వహించామని అన్నారు. పదేండ్ల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయనీ, అయినా ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలనీ, సమస్యలను పరిష్కరించాలన్న ఆలోచన లో భాగంగానే మొదటి తారీఖున జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. వనరులు సమకూర్చుకుని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకుపోతు న్నామని వివరించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెండ్లీలు, ఆస్పత్రుల ఖర్చులకు సంబం ధించిన సమస్యలపై మంత్రివర్గ సహచరులతో అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని వ్యాఖ్యానించారు. అధికారుల కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదికను రూపొందించి మంత్రివర్గ సమావేశంలో నివేదిస్తామని వివరించారు.

**వయో పరిమితి పెంపు లేదు : ఉద్యోగ జేఏసీ**

రాష్ట్రంలో ఉద్యోగుల వయో పరిమితి పెంపు లేదనీ, ప్రభుత్వంలో ఎక్కడా ఆ చర్చ జరగలేదని ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మీడియాతో చెప్పారు. వయోపరిమితి పెంపును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. 57 డిమాండ్లలో 12 ఆర్థికపరమైనవి, 45 ఆర్థికేతర సమస్యలున్నాయని వివరించారు. ప్రభుత్వంపై తమకు పూర్తి నమ్మకముందనీ, త్వరలో సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. గురువారం జరిగే మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని అన్నారు. ఒకవేళ సమస్యలను పరిష్కరించకుంటే కార్యాచరణ చేపడతామన్నారు. దశలవారీగా ఆందోళనలు చేపడతామని చెప్పారు. ఐదు డీఏలను ప్రకటించాలనీ, పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులు రూ.11 వేల కోట్లు చెల్లించాలనీ, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని సూచించారు. ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులకు తేవాలని అన్నారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఏడాది నుంచి సర్పంచ్‌ల్లేరనీ, ప్రత్యేక అధికారుల పాలన సాగుతున్నదనీ, నిధుల్లేక పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# విజయోత్సాహంలో ఘోర విషాదం

(మొదటి పేజీ తరువాయి)

పోయారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు. మరో ఆరుగురి పరిస్థితి విషమ ంగా ఉన్నట్టు సమా చారం. దాదాపు 50 మంది గాయాల పాల య్యారు.వారిని వివిధ అస్పత్రులకు తరలిం చారు. అభిమానులను నియంత్రిం చేందుకు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు-న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

# ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన -టె-ంట్లు-, కం-టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేక పోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించ డంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరం గంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ- సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కం-టె-నర్లు, టిప్పర్లు, హిటా చీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ- పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజెనై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరాహార దీక్షలు కొనసాగించినట్లు- పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుందని.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించింది.

# రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

నిరసిస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత ప్రసంగించారు. కెసిఆర్ కి నోటీసులు ఇచ్చారంటే మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని, తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కెసిఆర్ గారు చేసిన తప్పా? అని దుయ్యబట్టారు.తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలబెట్టడం తప్పా? అని అడిగారు. కాళేశ్వరం కమిషన్ కాదు అని అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ అని కవిత విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ లో ధర్నాను ఆపితే ప్రతి జిల్లాలోని గల్లీ గల్లీ తిరుగుతామని హెచ్చరించారు. కాళేశ్వరం అంటే 21 పంప్ హౌజులు, 15 రిజర్వాయుర్లు, 200 కిలో మీటర్ల, 1500 కిలో మీటర్ల పైచిలుకు కాలువలు ఉన్నాయని వివరించారు. కాళేశ్వరం ఎత్తిపోసిన మట్టితో 300 పిరమిడ్లు నిర్మించవచ్చన్నారు. కాళేశ్వరంలో ఉపయోగించిన స్టీలుతో వంద యాపిల్ టవర్లు నిర్మించవచ్చని కవిత తెలియజేశారు. ఎంఎల్‌సి కవిత, జాగృతి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు-ందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్నిగత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్‌ఎస్ నాయకులకు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటు-ంబ సభ్యులు కట్టు-కున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పే-÷-టటె- ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

# ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా

### - ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం

**హైదరాబాద్,జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చోటు-చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూన్ 2న జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర ఆసుపత్రుల్లో ఏర్పాటు- చేసిన ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా ఆసుపత్రిలో అందించిన ఆహారమే అని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు- వెల్లడిం చారు. అదనంగా అందించిన స్వీట్ కూడా అనారోగ్యానికి కారణమైనట్లు- అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం మెరుగవుతోందనీ, ప్రాణాలకుఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వారు రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని చెప్పారు. ఈ ఘటనకు కారణమైన డైయట్‌ను పర్యవేక్షించే కాంట్రాక్టర్ పనితీరు సంతృప్తి కరంగా లేనందున అతని కాంట్రాక్టును రద్దు చేసినట్టు- మంత్రి తెలిపారు. ఇదే సమయంలో ఘటనపై సమగ్ర విచారణ కోసం ఒక ప్రత్యేక కమిటీని నియమిం చామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఇక ఫుడ్ పాయిజన్ కారణంగా మరణించిన వ్యక్తి కరణ్‌కు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నట్లు- మంత్రి పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి కోణంలో ఈ ఘటనపై ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషితాహారం ఘటనలో మంగళవారం ఒక రోగి మృతి చెందడంతో పాటు- 70 మంది అస్వస్థతకు గురయ్యారు. బుధవారం కూడా పలువురు రోగులు డయేరియా లక్షణాలతో బాధపడుతున్నారు. వీరిలో 18 మందిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కలుషితాహార ఘటనపై ఎర్రగడ్డ ఆసుపత్రిలో డీఎంఈ, డీఎంహెచ్‌వో, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. తాగునీరు కలుషితమైందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపారు.

# ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాన్ని అవమానపరిచిన ఐఏఎస్ అలగు వర్షిణి పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి!

**హనుమకొండ, జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ/ఎస్టీ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు తమ టాయిలెట్స్ తామే క్లీన్ చేసుకోవాలని, ఎస్సిలు , ఎస్టీలు ఏమైనా ఉన్నత కుటుంబాలు, అభివృద్ధి చెందిన కాలనీల నుండి వచ్చారా!? అంటూ అగ్రకుల దురహంకారంతో ఎస్సి /ఎస్టీ ల పిల్లలను ,తల్లిదండ్రులను అవమానించే మాదిరిగా వ్యాఖ్యలు చేసిన డా!వి. ఎస్. అలగు వర్షిణి పై ఎస్సి/ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989 ప్రకారం చర్యలు తీసుకోవాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, జాతీయ ఉపాధ్యక్షులు చిన్న పెల్లి కొమురయ్య ,రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి , రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి తదితరులు డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ మాట్లాడుతూ.. డా!వి. ఎస్. అలుగు వర్షిణి ఒక ఐఏఎస్ ఆఫీసర్ అయివుండి.. కుల మతాలకు అతీతంగా పనిచేయాల్సింది పోయి...ఒక కులానికి అనుకూలంగా మాట్లా డుతూ.. తమ కుల దూరహంకారాన్ని ప్రదర్శిస్తున్నారని, మొదట ఆమె తన ఇంట్లో టాయిలెట్స్ కడగాలని.. ఆతరువాత వారి పిల్లల తో టాయిలెట్స్ కడిగించి వేరే వారికీ నీతులు చెప్పాలని ఆగ్రహం





వ్యక్తం చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం POA(1989) పరిధిలోకీ వస్తాయని ,కాబట్టి ఆమెపై తక్షణమే ఎస్సి /ఎస్టీ కేసు మోదు చేసి IAS హోదా నుండి సస్పెండ్ చెయ్యాలని.... ప్రభుత్వ అధికారి అయ్యుండి ఉన్నతమైన పదవిలో ఉన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం వెనక అగ్రకులాల హస్తం ఉన్నదని .. ఈ ప్రభుత్వం దళిత, గిరిజన వ్యతిరేక విధానంతో పనిచేస్తుందని భావించాల్సి వస్తుందని మనోహర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని గత కొన్ని సంవత్సరాల నుండి నమ్ముతూ వస్తున్న దళిత గిరిజనులను ఇలాంటి దురాహంకార అగ్రవర్ణ అహంకారతపూర్తమైన అగ్రకుల భావజాలం గల అధికారులు పార్టీకి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వస్తున్నార న్నారు. తక్షణమే అలుగు వర్షిని ఆ పదవి నుండి తొలగించి ఐఏఎస్ హోదా నుండి తప్పించి, సమగ్ర విచారణ జరిపించి, దోషిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ క్రింద కఠినంగా శిక్షించేంత వరకు 33 జిల్లాలలోని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి కమిటీలు, అంబేద్కర్ యువజన సంఘాలు, షెడ్యూల్ కులాల సంఘాలు,దళిత, గిరిజన సంఘాలు, ఎంఆర్పిఎస్ సంఘాలు ,ఎంఎస్పి సంఘాలు అన్ని ఏకమై అలుగు వర్షిని సస్పెండ్ చేసేంతవరకు నిర్విరామంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# విశ్వకర్మ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- పథకం అమలులో అలసత్వం తగదు
- సంబంధిత అధికారులతో పర్యావేక్షణ జరపండి
- డిఆర్ఓకు వినతిపత్రం సమర్పించిన బిజెపి శ్రేణులు

**ఖమ్మం, జూన్ 4 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బడుగు, బలహీనవర్గాల వారిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విశ్వకర్మ పథకం ద్వారా 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రెవిన్యూ అధికారి(డిఆర్ఓ) పద్మజకు బిజెపి శ్రేణులు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు శిక్షణతో పాటు అలవెన్సులు అందజేయాలని, దాంతో పాటు శిక్షణ పూర్తయిన తర్వాత రూ.1 లక్ష లోను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు



చేయాలని ముఖ్యంగా సరిపడా శిక్షణ కేంద్రాలు లేకపోవడంతో పాటు బ్యాంకర్లు నిర్లక్ష్య ధోరణితో పథకం అమలుకు నోచుకోలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికీ ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకం అధికారుల అలసత్వంతో నిర్వీర్యమవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పర్యావేక్షించి, శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు బ్యాంకర్లు రుణాల మంజూరు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక శిక్షణ పూర్తి చేసుకున్న వారి పట్ల బ్యాంకర్లు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, బ్యాంకర్ల నుండి పిలుపురాకపోవడంతో రుణాలు మంజూరు కాక అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దాంతో పాటు సుమారు రూ.1లక్ష మంజూరు చేయాల్సిన బ్యాంకు రుణం కేవలం రూ.50,000 మాత్రమే మంజూరు చేయడంతో నిధులు సరిపోక లబ్ధిదారులు శిక్షణ సమయంలో నేర్చుకున్న నైపుణ్యాన్ని వదిలేసుకునే పరిస్థితి ఏర్పడిరదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 11వేల పైచిలుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, సగం మందిని కూడా ఎంపిక చేయలేదని, ఇప్పటికైనా అధికారులు శ్రద్ధపెట్టి అర్హులందరినీ ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు టూల్ కిట్స్, ట్రైనింగ్ అలవెన్సులు, రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మందడపు సుబ్బారావు, జ్వాల నర్సింహారావు, దొంతు నర్సింహారావు, రవి రాథోడ్, బోయినపల్లి చంద్రశేఖర్, బండారు నరేష్, ఆర్‌విఎస్.యాదవ్, ఈదుల భద్రం, అంకతి పాపారావు, నాగేశ్వరరావు, రామారావు, వెంకట్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్స్‌ను సిపి ఆఫీసుకు అటాచ్ చేయడం చర్యగా భావించము...

- బత్తుల మహేందర్ అన్యాయం జరగడంపై దళిత ప్రతినిధులు సమావేశం
- ఎస్సై కానిస్టేబుల్ లపై సస్పెన్షన్ వేటు వేయాలి
- దళిత సంఘాల ఐక్యవేదిక డిమాండ్

**హుజూరాబాద్,జూన్04(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు హుజురాబాద్ పట్టణంలో వివిధ దళిత సంఘాల నాయకులు, న్యాయవాదులు బత్తుల మహేందర్ సంఘటన పై సమావేశం కావడం జరిగింది బత్తుల మహేందర్ పై ఎస్సై భార్గవ్ కానిస్టేబుల్స్ కొట్టిన వీడియోలు బయటికి వస్తే పోలీస్ శాఖ చర్యలు తీసుకున్నట్టు కానిస్టేబుల్స్ ను అటాచ్ చేయడం చాలా బాధాకరం వారిపై సస్పెన్షన్ వేటి వేయకుండా కేసులు నమోదు చేయకుండా బదిలీ చేయడం సరికాదు నిర్మల్ లో ఒక రైతును ఈడ్చుక వెళ్లిన ఏ ఎస్ ఐ 24 గంటలు గడవకముందే ఆ జిల్లా ఎస్పీ సస్పెండ్ చేయడం జరిగింది 20 రోజులు గడిచినా కూడా అనేక ఫిర్యాదులు చేస్తున్న కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మరియు బదిలీ చేసి చర్యలుగా భావిస్తే ఎలా అని ఈ సందర్భంగా అడుగుతున్నాం జిల్లా సిపి పై పూర్తిస్థాయిలో నమ్మకం ఉంది కాబట్టే ఇప్పటివరకు ఎలాంటి ఉద్యమాలు చేయలేదని దళిత సంఘాల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని స్పష్టం చేస్తున్నాం సి పి ఈరోజు ఒక పత్రికా ప్రకటన చేస్తూ విధులకు ఆటంకం కల్పిస్తే మహేందర్ పై కేసు నమోదు చేశామని చెప్పారు కానీ మహేందర్ ను కొడితే ఏ కేసు నమోదు చేశారో చెప్పాలని అడుగుతున్నాము పోలీసులకు చట్టం వర్తించవా ? ఈ సందర్భంగా అడుగుతున్నాం పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికైనా సస్పెన్షన్ చేయాలని లేనియెడల జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేస్తున్నాము ఈ సమావేశంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ సంపత్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజన్ వెంకట్ స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, మరపల్లి శ్రీనివాస్ మాదిగ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మాదిగ, మాజీ బార్ ప్రెసిడెంట్, మాజీ ఏ జి పి అందె వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది కొత్తూరి రమేష్, టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ జీడి



రవితేజ, న్యాయవాది శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాల పంపిణి



- ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం,జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంలో



అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఇవ్వడం జరుగు తుందని, ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని హాయిగా ఉండండి అని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కోదండ రామ ఫంక్షన్ హాలులో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాలను సత్వరమే చేపట్టి,నాలుగు విడతలుగా బిల్లులు పొందవచ్చని తెలిపారు. లబ్ధిదారులకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీ పరిధిలలో,గతంలో పైలట్ ప్రాజెక్టు కింద నామల పాడు గ్రామానికి 27 మందికి కలుపుకొని మొత్తం 400 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఇందిరమ్మ ఇళ్ళను ముందుండి నిర్మించుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఎంపీడీవో విజయలక్ష్మి,తహశీల్దార్ నాగరాజు, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఇందిరమ్మ కాంట్రాక్టర్ నారాయణ రెడ్డి,ఇతర అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి సదస్సులు సద్వినియోగం చేసుకోండి

**- అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ)వీర బ్రహ్మ చారి**

**బయ్యారం,జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వీర బ్రహ్మ చారి అన్నారు.బయ్యారం మండలంలో గౌరారంలో బుధవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మ చారి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు రైతులతో మాట్లాడారు.రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు.అనంతరం రైతుల నుండి వినతులు స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్ సిహెచ్. నాగరాజు తెలిపారు.అదేవిదంగా కొమ్మవరం-22,గౌరారం-2,దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్,ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

# గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత

**- ఎస్ఐ తిరుపతి**



**బయ్యారం, జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో పోలీసుల వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళుతున్న మహేంద్ర బోలెరో టీఎస్ 28 టీఏ 4517లో గోవులను అక్రమంగా తరలిస్తూ ఉండటంతో బుధ వారం రామాలయం వద్ద ఎస్ఐ తిరుపతి తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. గోవులను ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీనిపై విచారణ చేయనున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

# భూ భారతి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించిన ఎమ్మార్వో

**- భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరణ**

**- సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో భూ భారతి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి సమస్యల పరిష్కారం చూపుతామన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త పెన్షన్ల కొరకు దరఖాస్తులు స్వీకరించారుఅలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి బిల్లులు వచ్చాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. బిల్లులు వచ్చాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో లక్ష్మీ, గ్రామ స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, ఆర్ఐ గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, పంచాయతీ సెక్రెటరీ ప్రణయ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎల్లారం గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి...

- పేద విద్యార్థులకు 25% ఉచిత విద్యను అమలు చేయాలి.
- జిల్లా వ్యాప్తంగా విద్యాహక్కు చట్టం మరియు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలుకై అధికారులు చర్యలు చేపట్టాలి....
- జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్




**పెద్దపల్లి,జూన్04(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ సందర్భంగా పి డి ఎస్ యు,జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 12వ తేదీ నుండి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఇప్పటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించలేదు, ప్రభుత్వం మౌలిక వసతులు కల్పనకు కృషి చేయలేదు . మరోపక్క విద్యార్థులు లేరనే సాకుతో రెండువేల ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు ప్రభుత్వం పూనుకుంటుంది. అలాగే కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విచ్చలవిడిగా పాఠశాలలను నెలకొల్పుతూ అధిక ఫీజులను వసూలు చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోవడం లేదు.ఏ ఒక్క పాఠశాలల్లో కూడా చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25% ఉచిత అడ్మిషన్లు ఇవ్వడం లేదు.కనీసం విద్యాశాఖకు మంత్రిని కూడా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఒకపక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ కొరకు ఈ ఏడాదే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామని ప్రకటించి మరోపక్క యాజమాన్యాలు ముందుస్తు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికిని ఇంకా కాలయాపన చేస్తున్న పరిస్థితి ఉన్నది.కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు, జిల్లా ఉపాధ్యక్షులు భదవత్ సన్నీ, చరణ్ తదితరులు, పాల్గొన్నారు.

# జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్







**హనుమకొండ, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట 63వ డివిజన్ లోని జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్-వరంగల్ సహకారంతో బుధవారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గుండె సంబంధిత నిపుణుల వైద్యులు పాలగిరి షఫీ వారి బృందం తో కలిసి గుండెకు సంబంధించిన వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పరీక్షలు, ఈసీజీ, ఎకో, బ్లడ్ షుగర్, బిపి, జీఆర్బిఎస్ పరీక్షలు ఉచితంగా 150 మందికి పరీక్షలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. హెల్త్ క్యాంపు నిర్వహించిన జామా మస్జిద్ కమిటీని, కార్పొరేటర్ విజయశ్రీ-రజాలిని స్థానిక సీఐ సుధాకర్ రెడ్డి ప్రశంసించి అభినందించారు. అనంతరం డాక్టర్ షఫీ, జామా మసీద్ కమిటీ అధ్యక్షులు కాజా సయ్యద్ హాసన్, ఉపాధ్యక్షులు, పేషెంట్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు గౌస్, వైద్యుల టీం సభ్యులు, జామా మజీద్ కమిటీ సభ్యులు జామా మజీద్ ప్రెసిడెంట్ కాజా సయ్యద్ హసన్, ముస్తాక్ సయ్యద్, షబ్బీర్ అలీ, బిలాల్ కురిసి, బిలాల్ ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ బైకిస్ట్ చాలా..ముదురు.. గురూ..

## - 109 ట్రాఫిక్ చాలాన్లతో ట్రాఫిక్ పోలీసులకు అడ్డంగా దొరికిన ద్విచక్ర వాహన దారుడు




**హనుమకొండ, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ద్విచక్ర వాహనంపై వరంగల్ ట్రై సిటీలో ప్రయాణిస్తూ ట్రాఫిక్ నిబంధనలను గాలికి వదిలేసి తన ఇష్టారాజ్యంగా తన ద్విచక్ర వాహనంపై నగరంలో చక్కర్లు కొడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ జంపింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడపటంతో పాటు మరికొన్ని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించి తిరుగుతున్న ఈ ద్విచక్ర వాహనదారుడిపై నగరంలో ట్రాఫిక్ పోలీసులు అన్‌లైన్ ద్వారా జరిమానా విధిస్తూ పోయారు. ఇలా విధించిన చాలాన్లు రెండు అంకెలు కాదు ఏకంగా మూడు అంకెల చాలాన్లు వున్నాయని ఈ సాయంత్రం ఈ రోజు బహిర్గతం అయింది. వివరాల్లోకి వెళితే. బుధవారం సాయంత్రం హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ సీతా రెడ్డి తన సిబ్బందితో కల్సి అశోక జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనాలకు సంబంధించి పెండిరగ్ చాలాన్లు తనిఖీ చేసే సమయంలో హన్మకొండ ప్రాంతానికి చెందిన బిక్షపతికి చెందిన టిఎస్ 03ఈఎస్9020 రిజిస్ట్రేషన్ నంబర్ వాహనాన్ని ట్రాఫిక్ పోలీసులు ఆపి పోలీస్ వెబ్ పోర్టల్‌లో తనిఖీ చేయగా, సదరు వాహనంపై 109 చాలాన్లు పెండిరగ్‌లో వున్నట్లు గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ఒక్కసారిగా షాక్ గురయ్యారు. దీనితో ఒక్కరిగా అప్రమత్తమయిన ట్రాఫిక్ పోలీసులు వాహనదారుడు బిక్షపతికి పెండిరగ్‌లో వున్న జరిమానాల మొత్తం రూ. 26310 చెల్లించాల్సిందిగా ఇన్స్‌స్పెక్టర్ సీతా రెడ్డి సదరు వాహనదారుడి పెండిరగ్ చలాన్ల రసీదులను అందజేసారు. అంతవరకు నీ వాహనం పోలీస్ కస్టడీలో భద్రం వుంటుందని ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తప్పు చేసిన వారు ఎప్పటికైనా పోలీసులకు పట్టుబడటం ఖాయమని...ఈ సంఘటన ప్రత్యక్షము తిలకించిన ప్రజల చర్చించుకున్నారు.

# కరీంనగర్ మున్సిపల్ డివిజన్ల డిలిమిటేషన్‌పై అనేక డౌట్స్ !

- ఇంటి నంబర్లు, హద్దుల పై స్పష్టత ఇవ్వాలి...
- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...



**కరీంనగర్,జూన్04(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల డిలిమిటేషన్ పై అనేక డౌట్స్ ఉన్నాయని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ లో లోగోడ ఉన్న 60 డివిజన్లను 66 డివిజన్లుగా విభజిస్తూ రూపొందించిన ముసాయిదా పై అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఇంటి నెంబర్లు , హద్దుల విషయంలో ప్రస్తుతం రూపొందించిన ముసాదాలో ఇంటి నంబర్లు , హద్దులు ఏ ప్రాతిపదికన ఏర్పాటు చేశారో అర్థం కాకుండా గందరగోళంగా ఉందన్నారు. అందుకే మున్సిపల్ అధికారులు రూపొందించిన ముసాయిదా జాబితా పై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. డివిజన్ల విభజన మొదలుకొని,కొన్ని డివిజన్లో అత్యల్పంగా, మరికొన్ని డివిజన్లో అధికంగా ఓటర్లను ఎందుకు చూపెట్టారో వివరించాల్సిన అవసరం ఉందన్నార. డివిజన్లో విభజన , ఓటర్ల సంఖ్య పై శాస్త్రీయంగా జరిగిందా అనే విషయంపై ప్రజలందరికీ అనుమానాలు ఉన్నాయని , దీన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపైనే ఉందన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని నగర ప్రజలందరికీ ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# పూరీలో ఈగలు.. మయూరా హోటల్‌లో పరిశుభ్రత లోపం....

- "ఈగే కదా!" హోటల్ సిబ్బందికి నిర్లక్ష్య వ్యాఖ్యపై కస్టమర్ల ఆగ్రహం
- స్పందించని మున్సిపల్ సిబ్బంది అసిస్టెంట్ కమిషనర్ వ్యాఖ్యలు దుమారం







Mayura Veg (Karimnagar)
Opposite to busstand
Karimnagar.
Contact No: 8686896868
GSTIN: 36BUJPM6755L1ZW

Name:

Date: 04/06/25 11:10 Dine In: B2
Cashier: biller Bill No.: 95

| Item | Qty. | Price | Amount |
|---|---|---|---|
| Purified Water Bottle | 1 | 20.00 | 20.00 |
| Poori | 2 | 90.00 | 180.00 |
| Upma | 1 | 70.00 | 70.00 |

| | | |
|---|---|---|
| Total Qty: 4 | Sub Total | 270.00 |
| | CGST 2.5% | 6.25 |
| | SGST 2.5% | 6.25 |
| | Round off | +0.50 |
| | Grand Total | ₹ 283.00 |

Thanks and Visit Again!!

**కరీంనగర్,జూన్04(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బస్టాండ్ సమీపంలోని ప్రముఖ మయూరా హోటల్ పరిశుభ్రతపై మరోసారి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం టిఫిన్‌కి హోటల్‌లోకి వెళ్లిన భగత్ నగర్‌కు చెందిన భాస్కర్ శ్రీను కుటుంబంతో కలిసి పూరీ ఆర్డర్ చేయగా, అందిన పూరీ కర్రిలో చనిపోయిన ఈగలు దర్శనం ఇచ్చాయి. ఈ దృశ్యాన్ని చూసి కంగుతిన్న కస్టమర్లు హోటల్ సిబ్బందిని నిలదీయగా, "ఈగే కదా!" అంటూ నిర్లక్ష్యంగా స్పందించారు.ఈ ఘటనను మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ జక్కుల సువార్త దృష్టికి తీసుకెళ్లిన కస్టమర్లకు, "ఈ విషయాన్ని పత్రికలో వేయించండి" అంటూ ఆమె చెప్పినట్టు సమాచారం. ప్రజల ఆరోగ్యాన్ని ఉద్ధరంగా తీసుకుంటున్న అధికారుల వైఖరిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇక ఇదే అంశంపై ఫిర్యాదు చేసేందుకు మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లిన యువకులు ఉదయం 11:30 అయినా అక్కడ ఒక్క సిబ్బంది కనిపించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని చేసే సంఘటనలపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన సమయంలో మునిసిపల్ సిబ్బంది అప్రమత్తంగా లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.అధికారుల నిర్లక్ష్యం, హోటల్ నిర్వాహకుల బాధ్యతారాహిత్యంపై కరీంనగర్ ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహావేశం వ్యక్తమవుతోంది. తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# 63వ డివిజన్ ఈద్గా కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి

**హనుమకొండ, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట 63వ డివిజన్లోని ఈద్గా కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి ప్రారంభించారు. తొలుత కార్పొరేటర్ విజయశ్రీ - రజాలికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కార్పోరేటర్ మాట్లాడుతూ.. గత రంజాన్ పండుగ రోజున ఈద్గాను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించిన సందర్భంలో వచ్చే బక్రీద్ లోపు సీసీ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు నామినేషన్ వర్క్ కింద రూ. 5 లక్షల రూపాయలు మంజూరు చేసి, మాట నిలుపుకున్న ఎమ్మెల్యేకి కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి ధన్యవాదాలు తెలిపారు. తప్పు షేక్ బిలాల్ ఖురేషి సయ్యద్ ఆసిఫ్ ఇస్మాయిల్ స్థానికులు పెద్దలు హెలెన్ టాయ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.






# తుడి లచ్చన్న ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి

**గంగాధర, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర ప్రీమియర్ తుడి లచ్చన్న ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలో 8 జట్లు పాల్గొన్నాయి. పదిరోజుల పాటు జరిగే పోటీలు ఈరోజు ప్రారంభం అయ్యాయి.ఈరోజు విక్రమ్ వైల్డ్ ఫైర్స్ మరియు స్నేగ్ధన్ సూపర్ కింగ్స్ మధ్య పోటీలు ప్రారంభం అయ్యాయి.దాంట్లో స్నేగాధన్ సూపర్ కింగ్స్ గెలుపొందింది. ఈకార్యక్రమంలో యువ నాయకుడు ఠాగూర్,నారాయణపూర్ మాజీ సర్పంచ్,నజీర్,ర్యాలపల్లి మాజీ ఎంపీటీసీ అట్లా రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పడాల రాజన్న, మాజీ ఎంపీటీసీ మల్లాపూర్ శ్రీనివాస్,హరిపటేల్,ప్రదీప్,కిష్మాత్,కట్ల శ్రీనివాస్, కోచ్ గంట విజయ్, లొకిని నరేష్,ప్రణయ్,బబ్బి, ప్రదీప్,రమేష్,శ్రీహరి,విక్రమ్,పాల్గొన్నారు.

# భూమి పూజ చేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించిన సిద్ధన్న





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా బుధవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఎన్కేపల్లి గ్రామంలో భూమి పూజ చేసి ఈ పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధన్న, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నగరిగారి సాయికుమార్.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఇళ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆదర్శ గ్రామం వైపు అడుగులు వేసేలా గ్రామాన్ని రూపుదిద్దుకోవాలని తెలిపారు ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు సిద్ధాన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాల్గొన్నారు, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు సాయికుమార్, జాకీర్, ఫరూక్ హైమద్, అఫ్సర్ పాషా,శశి, మల్లేశం, ప్రకాష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాలోన్నారు, ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన నాయకులు సిద్ధన్న, మల్లికార్జున్ లకు గ్రామ నాయకులు, గ్రామ ప్రజల తరుపున సాయికుమార్ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు ధన్యవాదములు తెలిపారు.

# పటాన్ చెరువులో నూతన సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జి.రాములు సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని సూపర్ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్,షకీల్ లడ్డు,రవీంద్ర గిరి తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు ఎగరవేసిన జాతీయ పతాకాన్ని అవనతం చేయని నాయకులు..

**● కథనానికి స్పందించిన కాంగ్రెస్ నాయకులు ● ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా అవనతం ● పిసిడబ్ల్యూ న్యూస్ ఎఫెక్ట్**




PCW తెలుగు దినపత్రిక
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు ఎగరేసిన జాతీయ పతాకాన్ని అవనతం చెయ్యని నాయకులు
epaper.pcwnews.in · Date: 04 Jun 2025 · Page 5
PCW News Broadcasting Pvt Ltd

**బయ్యారం, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల కేంద్రంలోని రామాలయం సమీపంలో ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి అవనతం చేయకపోవడంపై పి సి డబ్ల్యూ న్యూస్ లో మంగళవారం కథనాన్ని ప్రసారం చేసింది. దీనికి బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను అవనతం చేశారు. దీనితో జాతీయ జెండా అవనతంపై పి సి డబ్ల్యూ న్యూస్ కథనానికి పలువురు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పంపిణీపై అసత్య ఆరోపణలు చేస్తే తగు చర్యలు తీసుకుంటాం : పైడాకుల అశోక్



**ములుగు జిల్లా, జూన్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కేంద్రంలో గల పార్టీ కార్యాలయంలో పైడాకుల అశోక్ మాట్లాడుతూ గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో ఎన్ని ఇండ్లు ఇచ్చారో చెప్పాలి మూడు సార్లు కేంద్రంలో గెలిచిన బీజేపీ ఘర్ ఆవాస్ యోజన పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇండ్లు ఇచ్చారో నిరూపణ చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కావాలని బీజేపీ, బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు బురద జల్లడం సరైన పద్ధతి కాదు ములుగు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటుగా ఐ.టి.డి.ఏ. తరుపున 1500 ఇండ్లను మంజూరు చేపించిన ఘనత మంత్రి సీతక్క గారిది నిరంతరం ప్రజా సేవ కోస పరితపిస్తూ ములుగు నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇండ్లను తీసుకువచ్చింది సీతక్క గారు మంత్రి సీతక్క గారి కీర్తిని, పేరును చూసి ఓర్వలేని నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారు గత పదేండ్ల పాలనలో నిరుపేదలకు ఇండ్లు లేవన్న సోయి బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులకు ఎందుకు లేదు ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదలైంది ఖచ్చితంగా ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా విడతల వారిగా ప్రతి సంవత్సరం ఇండ్లు ఇస్తాం మళ్ళీ దసరా పండుగ సందర్భముగా రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం నిజంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఏదైనా తప్పు జరిగితే నిరూపించి నిలదీయండి అంతే కానీ సీతక్క గారి మీద, కాంగ్రెస్ పార్టీ మీద కావాలని అక్కసుతో అసత్య ఆరోపణలు చేస్తే ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటాం ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా మానవతా విలువలను పెంపొందించుకోవాలి గత వారి పదేండ్ల పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలతో రెండు పడక గదుల ఇండ్లు నిర్మిస్తాం అని ఎందుకు నిర్మించలేదో ఆత్మవిమర్శ చేసుకోవాలి అంతేకాని ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వ ప్రజా పాలనను మంత్రి సీతక్క గారిని కావాలని విమర్శిస్తే సహించేది లేదు

# రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

**● మన లక్ష్యం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలి**

**● పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలి**




**హనుమకొండ, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు పారదర్శకంగా పక్కా ఇల్లు ఇచ్చి వారి స్వంత ఇంటి కల సాకారం చేసే ప్రయత్నం చేస్తున్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్లలోని కేబీఆర్ గార్డెన్స్ లో రఘునాథపల్లి మండలం నమిలిగొండ లోని వెంకటేశ్వర గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఆయా మండలాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాల ఘనపూర్, రఘునాథపల్లి మండలాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. అనంతరం ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 18వేల దరఖాస్తులు వస్తే 9వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడత లో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఎవరో చెప్పిన మాటలు విని ఆగం కావద్దని, కావాలని కొంత మంది రాజకీయం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు స్వంత ఇంటి కల సాకారం అవుతుండడం తో అది కొన్ని రాజకీయ పార్టీలకు నచ్చడం లేదని, మేము చేయలేనిది చేస్తున్నారనే అక్కసుతో అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని దీనిని ప్రజలు గమనించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే నాకు చెప్పాలని వాళ్ళ పని నేను చూస్తానని చెప్పారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. నేను కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటినుండి అందరిని కలుపుకొని పోయే ప్రయత్నం చేస్తున్నానని, కాంగ్రెస్ నాయకులకే పెద్ద పీట వేస్తున్నాని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో నేను ఎక్కడా కూడా జోక్యం చేసుకోలేదని, పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులకు, గ్రామ పార్టీ అధ్యక్షులకు, స్థానిక నాయకులకే అప్పగించానని అన్నారు. గతంలో ఎమ్మెల్యే ఇంటి దగ్గర రాసి పంపించేది అని కానీ ఇప్పుడు గ్రామంలో ఒకటికి రెండు అధికారులు సర్వే చేసి గ్రామస్తుల సమక్షంలో ఎంపిక జరిగిందని ఇంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ఎప్పుడూ జరగలేదని తెలిపారు. దీనిని కాంగ్రెస్ నాయకులు అనుకూలంగా మలచుకోవాలని సూచించారు. ఎక్కడా తప్పు చేయవద్దు, 10రూపా యలు తీసుకోవద్దని చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఇల్లు ఇవ్వడం తోనే కాదు గృహ ప్రవేశం చేసే వరకు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్ల పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని తెలిపారు. మనందరికీ తెలుసు రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉందని, దానికి మిత్తిలు, వాయిదాలు చెల్లించాల్సి వస్తుందోని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. 10 ఏళ్లలో ఏమీ చేయలేని వారు ఏడాదిన్నర లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. పార్టీని ఎవరు విమర్శించినా సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత హోదాలకు పోకుండా పార్టీ కోసం పని చేయాలని సూచించారు. జులై నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని బలోపేతం చేయడంతో పాటు చురుకైన కార్యకర్తలకు నాయకత్వం అందించెందుకు పార్టీ కృషి చేస్తుందని అన్నారు. పార్టీలో కొత్త, పాత అనేది లేదని ఎవరు పది మందిని కదిలిస్తారో, ఎవరు పది ఓట్లు సంపాదిస్తారో వారే నాయకులు అవుతారని తెలిపారు. నాయకత్వం తీసుకొని ఇంట్లో పడుకుంటాం అంటే నడవదని స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి, ఎంపిపిలను, గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచ్, ఎంపిటిసి లను గెలిపించె బాధ్యత తీసుకోవాలని సూచించారు. చురుకైనా నాయకత్వాన్ని ప్రోత్సహించాలని అన్నారు. రాబోయే రోజులలో పార్టీకి నమ్మకంగా పని చేసే నాయకత్వం అవసరం ఉందని తెలిపారు. నాకు కావాల్సింది పని చేసే వాళ్ళు, ప్రజల మన్ననలు పొందే వాళ్ళు మాత్రమేనని స్పష్టం చేశారు. గతంలో మన నియోజకవర్గంలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు, దళితబందుకు పోటీపడి 2లక్షలు, 3లక్షలు వసూలు చేశారాని, అదికూడా పెద్ద పెద్ద హోదాలలో ఉన్నవారేనని తెలిపారు. ఈ విషయం పత్రికలలో పతాక శీర్షికలో రాష్ట్రస్థాయిలో ప్రచురితం అయ్యాయని అలాంటి పరిస్థితి మనకు అవసరం లేదని అన్నారు. నేను తప్పు చేయను, చేయనివ్వను అని హెచ్చరించారు. నేను వ్యక్తుల కోసం పని చేయనని, ప్రజా సమస్యల కోసం మాత్రమే పని చేస్తానని, ప్రజలకోసం పని చేసే వారిని రాజకీయంగా ప్రోత్సహిస్తానని అన్నారు. మీరు ఎవరు తప్పు చేయవద్దు నాకు తప్పుడు పేరు తీసుకురావద్దు, అవినీతికి పాల్పడవద్దు నన్ను అబాసుపాలు చేయవద్దని కోరారు. మన లక్ష్యం ఒక్కటేనని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలి, పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం మాత్రమేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డీవో, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఇతర అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# జోగులాంబ గద్వాల జిల్లాలోని పెద్ద ధన్వాడ ఇదనాల కంపెనీని రద్దు చేయాలి

**● కేంద్రం ఇతర దేశాల వ్యవసాయ ఉత్పత్తులను రానివ్వకుండా కట్టడి చేయాలి ● మన దేశ వ్యవసాయ ఉత్పత్తులకు స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి ● రైతు భరోసాను రైతు ఖాతాలోకి వెంటనే వేయాలి:తెలంగాణ రైతాంగ సమితి**




**జోగులాంబ గద్వాల జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** విలేకర్ల సమావేశం లో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య మాట్లాడుతూ....జోగులాంబ గద్వాల జిల్లా లోని పెద్దదన్వాడ గ్రామంలో ఇత్తనాల కంపెనీ పెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నవి ఆకంపెనీ ఏర్పాటు వల్ల చుట్టూ 10 గ్రామాల్లో ఉన్న సన్న చిన్న, కారు రైతుల భూములు పోతున్నాయి భూములు పోతే వారికి బ్రతుకు లేదు వివిధ గ్రామాల్లో ఈ కంపనీ వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడి పంటలు దెబ్బతింటాయి రక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని కనుక కనుక జోగులాంబ గద్వాల జిల్లాలోని పెద్దధన్ వాడ ఇత్తనాల కంపెనీని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం పంటల ధరలను అరకొరగా పెంచి చేతులు దులిపేస్తుంది స్వామి నాథన్ సిఫారసులను అమలు చేయాలని, ఇతర దేశాలలోనీ ఆయిల్ను మనదేశంలో అమ్ముకోవడానికి 10శాతం పన్నులు తగ్గించింది ప్రపంచ దేశాల వ్యవసాయ ఉత్పత్తులనుఅమ్ముకోవడానికి మన దేశం పర్మిషన్ ఇచ్చింది దీని కారణంగా మన దేశంలో ఉన్న ఫామ్ ఆయిల్ ధరలు పడిపోయే ప్రమాదం ఉన్నది. ఒకవైపు 90% సబ్సిడీలు నుంచి ఇచ్చి పామాయిల్ తోటలను వేయడానికి లక్షలాది ఎకరాలలో ఆయిల్ఫామ్ తోటలు సాగు చేయడానికి ప్రభుత్వము ప్రోత్సహించింది. కాని కేంద్ర ప్రభుత్వం మన దేశ రైతాంగం నష్ట పోతుంటే మన ప్రభుత్వాలు చూస్తూ ఊరుకుంటున్నవి ఇదే కాకుండా ఇతర దేశాలలోనీ పాలు, గుడ్లు, చికెను, చేపలు తదితర వాటిని అమ్ముకోవడానికి మన దేశం పర్మిషన్ ఇచ్చింది ఈ కారణంగా ఇక్కడ ఉన్న చేపలు, డైరీ తదితర వాటి వ్యవసాయ ఉత్పత్తులకు తీవ్రంగా నష్టం జరిగే ప్రమాదం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం వెంటనే మన దేశ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. ఇతర దేశాలలో నుండి మన దేశంలో పామాయిల్ మిగతా వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇచ్చిన పర్మిషన్లను తక్షణమే రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. ఖరీఫ్ సీజన్ ప్రారంభ మౌతున్నది. గతంలో కంటే ఏటేటా రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. కౌలు రైతులు రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా ఉన్నారు వీరికి అందరి రైతుల సమస్యలతో పాటు భూమి కౌలు రైతులకు అధికంగా మీద పడుతుంది.రైతులకు పెట్టుబడి సహాయం లేక రైతు భరోసా కొరకు రైతులు ఎదురుచూస్తున్నారు జూన్ నెల ప్రారంభమయ్యింది.కానీ రైతు భరోసా కు సంబంధించిన మాటనే ప్రభుత్వం మాట్లాడడం లేదు.రైతులు దుక్కులు దున్ని సదును చేసుకోవడానికి రైతుల చేతుల్లో ఒక్క రూపాయి లేదు బ్యాంకులలో పంట రుణాలు సకాలంలో తీసుకుందామంటే బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు పెట్టుబడి ఖర్చుల కొరకు వ్యాపారస్తులతో అధిక వడ్డీలకు పెట్టుబడి తీసుకొచ్చి పంటలు సాగు చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు.ప్రభుత్వం వరి, పత్తి తదితర అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయవలసి ఉన్నది.కానీ ఒకవైపు వివిధ కంపెనీల పేరుతో నకిలీ విత్తనాలను సరఫరా చేసి రైతులను మోసం చేస్తున్నారు.రైతు భరోసా నిధులు ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లోకి విడుదల చేయాలి.నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసి, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని కఠినంగా శిక్షించాలి.కౌలు రైతులను గుర్తించి పెట్టుబడి సహాయాన్ని అందించాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్,రాజన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం పంటల ధరలను అరకొరగా పెంచి చేతులు దులిపేస్తుంది స్వామి నాథన్ సిఫారసులను అమలు చేయాలని, ఇతర దేశాలలోనీ ఆయిల్ను మనదేశంలో అమ్ముకోవడానికి 10శాతం పన్నులు తగ్గించింది ప్రపంచ దేశాల వ్యవసాయ ఉత్పత్తులనుఅమ్ముకోవడానికి మన దేశం పర్మిషన్ ఇచ్చింది దీని కారణంగా మన దేశంలో ఉన్న ఫామ్ ఆయిల్ ధరలు పడిపోయే ప్రమాదం ఉన్నది. ఒకవైపు 90% సబ్సిడీలు నుంచి ఇచ్చి పామాయిల్ తోటలను వేయడానికి లక్షలాది ఎకరాలలో ఆయిల్ఫామ్ తోటలు సాగు చేయడానికి ప్రభుత్వము ప్రోత్సహించింది. కాని కేంద్ర ప్రభుత్వం మన దేశ రైతాంగం నష్ట పోతుంటే మన ప్రభుత్వాలు చూస్తూ ఊరుకుంటున్నవి ఇదే కాకుండా ఇతర దేశాలలోనీ పాలు, గుడ్లు, చికెను, చేపలు తదితర వాటిని అమ్ముకోవడానికి మన దేశం పర్మిషన్ ఇచ్చింది ఈ కారణంగా ఇక్కడ ఉన్న చేపలు, డైరీ తదితర వాటి వ్యవసాయ ఉత్పత్తులకు తీవ్రంగా నష్టం జరిగే ప్రమాదం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం వెంటనే మన దేశ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. ఇతర దేశాలలో నుండి మన దేశంలో పామాయిల్ మిగతా వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇచ్చిన పర్మిషన్లను తక్షణమే రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము.ఇథనాల కంపెనీ జోగులాంబ గద్వాల జిల్లాలోని పెద్దధన్ వాడలో కంపెనీకి సంబంధించిన పనులు ప్రారంభం అయిన సందర్భంగా అక్కడ ఉన్న నిర్వాసిక రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు ఈ కంపెనీ వల్ల సన్న, చిన్న కారు రైతుల భూములు పోతున్నాయి అదే రకంగా కాలుష్యం వల్ల అన్ని రకాలుగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి కాబట్టి వెంటనే పెద్దదన్ వాడ విత్తనాల కంపెనీని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము ఖరీఫ్ సీజన్ ప్రారంభ మౌతున్నది. గతంలో కంటే ఏటేటా రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. కౌలు రైతులు రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా ఉన్నారు వీరికి అందరి రైతుల సమస్యలతో పాటు భూమి కౌలు రైతులకు అధికంగా మీద పడుతుంది.రైతులకు పెట్టుబడి సహాయం లేక రైతు భరోసా కొరకు రైతులు ఎదురుచూస్తున్నారు జూన్ నెల ప్రారంభమయ్యింది.కానీ రైతు భరోసా కు సంబంధించిన మాటనే ప్రభుత్వం మాట్లాడడం లేదు.రైతులు దుక్కులు దున్ని సదును చేసుకోవడానికి రైతుల చేతుల్లో ఒక్క రూపాయి లేదు బ్యాంకులలో పంట రుణాలు సకాలంలో తీసుకుందామంటే బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు పెట్టుబడి ఖర్చుల కొరకు వ్యాపారస్తులతో అధిక వడ్డీలకు పెట్టుబడి తీసుకొచ్చి పంటలు సాగు చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు.ప్రభుత్వం వరి, పత్తి తదితర అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయవలసి ఉన్నది.కానీ ఒకవైపు వివిధ కంపెనీల పేరుతో నకిలీ విత్తనాలను సరఫరా చేసి రైతులను మోసం చేస్తున్నారు.రైతు భరోసా నిధులు ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లోకి విడుదల చేయాలి.నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసి, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని కఠినంగా శిక్షించాలి.కౌలు రైతులను గుర్తించి పెట్టుబడి సహాయాన్ని అందించాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్,రాజన్న, రామకృష్ణ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

**● ఎడ్యుకేషన్,హెల్త్, న్యూట్రిషన్‌లపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి ● విద్యా సంస్థలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలకు తెలియపరచాలి ● అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, న్యూట్రీషియన్ ఫుడ్‌ను అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలి ● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**





**మహబూబాబాద్ జిల్లా జూన్ 04(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఎడ్యుకేషన్,హెల్త్, న్యూట్రిషన్, లపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని,బడిబాట కార్యక్రమం నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలనీ,విద్యా సంస్థలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలకు తెలియపరచాలనీ,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యాశాఖ,మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి జిల్లాలో ప్రారంభం కాబోయే బడిబాట కార్యక్రమం, ఎడ్యుకేషన్, హెల్త్, న్యూట్రిషన్, తదితర అంశాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్య ఆరోగ్యం న్యూట్రిషన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని ప్రభుత్వ వసతి గృహాలు పాఠశాలలు విద్యాసంస్థలలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వాటి యొక్క ప్రాముఖ్యత క్షేత్రస్థాయిలో మండల ప్రత్యేక అధికారులు, యుద్ధ ప్రాతిపదికన ఈ అంశాలపై శ్రద్ధ పెట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను అందించాలని సూచించారు.ఈనెల లో ప్రభుత్వ పాఠశాలలో పునర్ ప్రారంభం నేపథ్యంలో ఆరవ తేదీ నుండి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా మండల స్థాయి గ్రామస్థాయిలో జరుగుతుందని అందుకు సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న నూతన సాంకేతిక టెక్నాలజీ విద్య క్రీడా సాంస్కృతిక తదితర అంశాలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసిందని తెలిపారు.ఈ విషయాన్ని తల్లిదండ్రులకు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని ప్రచారంతోపాటు బాధ్యతాయుతంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, న్యూట్రీషియన్ ఫుడ్ ను అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఎడ్యుకేషన్ హెల్త్ న్యూట్రిషన్ పై యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేయాలని సూచించారు.సబ్జెక్టుల వారీగా అత్యుత్తమ బోధనలు అందించడం జరుగుతుందని ఇప్పటికే ప్రిన్సిపల్ లకు సబ్జెక్టు టీచర్లకు క్షేత్రస్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరూ స్వయం సహాయక బృందాలు,మెప్మా తదితర మహిళా సంఘాలు వారి యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరారు.ప్రభుత్వ సూచించిన ప్రకారం జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ బడుల్లో చేరే పిల్లల హాజరు శాతం పెంచాలని ఆయన కోరారు.అనంతరం ప్రత్యేక అధికారుల యొక్క సలహాలు సూచనలు తీసుకొని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, ప్రత్యేక అధికారులు పురుషోత్తం, భీమ్లా నాయక్, వెంకటేశ్వర్లు, విజయనిర్మల, హరిప్రసాద్, నరసింహస్వామి, కిరణ్ కుమార్, నరసింహమూర్తి, జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బడిబాట కార్యక్రమం విజయవంతం చేయండి

**● సమిష్టిగా కృషితోనే ఇది సాధ్యం ● మంచిర్యాల జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జూన్ 4(పిసీడబ్ల్యూ న్యూస్):** మంచి ర్యాల జిల్లాలో ఈ నెల 6వ తేదీ నుండి తలపెట్టిన ప్రొ? జయ శంకర్ బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సమిష్టిగా కృషి తోని సాధ్యమని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎ.టి.డి.ఓ. పురుషోత్తంతో కలిసి వసతిగృహాల సంక్షేమాధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి ప్రసంగిస్తూ జిల్లాలో ఈ నెల 6వ తేదీ నుండి నిర్వహించనున్న బడిబాట కార్యక్రమ విజయవంతానికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ఈ నెల 6వ తేదీన అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలలో బడిబాట కార్యక్రమం ద్వారా చేపట్టబోయే కార్యక్రమాలపై గ్రామసభలు నిర్వహించి బడి బయట ఉన్న పిల్లలు, 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించే విధంగా కార్యచరణ చేపట్టాలని, స్వయం సహాయక సంఘాలు, ఎ.ఎ.పి.సి. సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వసతిగృహాల సంక్షేమ అధికారులు, పాత విద్యార్థుల భాగస్వామ్యంతో మారుమూల ప్రాంతాలలో అవగాహన కల్పించాలని, ప్రతిజ్ఞ, బడిబాట ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. 7వ తేదీన ఇంటింటిని సందర్శించి బడి వయస్సు పిల్లలను నమోదు చేయాలని, జాబితా తయారు చేయాలని తెలిపారు. 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించాలని, పాఠశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వివరించాలని, భవిత కేంద్రాలకు పిల్లలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి ఉట్నూర్ లోని కొమురంభీం కాంప్లెక్స్ వికాసం ప్రత్యేక పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. 11వ తేదీన 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమ పురోగతిపై చర్చించి, 12వ తేదీ నుండి కార్యచరణ ప్రకారంగా రోజువారి కార్యక్రమాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన పాఠశాలల పున:ప్రారంభించబడి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని, బడిబాట కార్యక్రమం ఆవశ్యకత తెలిసేలా పండగ వాతావరణంలో పాఠశాలలను అందంగా ముస్తాబు చేయాలని, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని, గత విద్యా సంవత్సరంలో విద్యా సంబంధిత అంశాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు అందించాలని తెలిపారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పటాన్‌చెరు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సామయ్యని పరామర్శించిన కాట

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు టౌన్ అంబేద్కర్ కాలనీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సామయ్య ఇటీవల కడుపు శస్త్రచికిత్స చేయించు కున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామయ్య త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని, మేమంతా మీకు అండగా ఉన్నాం ధైర్యంగా ఉండండి అని అన్నారు.



# బీసీ బాలుర వసతిగృహం విద్యార్థికి సీఎం ప్రతిభా పురస్కారం

**● విద్యార్థి నందీష్‌ను అభినందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**తొర్రూర్ ప్రతినిధి, జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి సంక్షేమ వసతి గృహాలకు, గురుకుల విద్యాలయాలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ ప్రాధాన్యత కల్పిస్తుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ పాలుర వసతి గృహం విద్యార్థి ఈగ నందీష్ సిద్ధార్థ విద్యాలయంలో పదవ తరగతి చదివి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 557 మార్కులు సాధించి నందుకు ఈనెల 3న హైదరాబాదులో జరిగిన సీఎం ప్రతిభ పురస్కారానికి ఎంపికై ప్రతిభా పురస్కారాన్ని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఈ శ్రీధర్. బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి లు సీఎం ప్రతిభా పురస్కారాన్ని నందీష్ కు అందజేసిన విషయం తెలిసిందే. సీఎం ప్రతిభ పురస్కారంతోపాటు మెమొంటోను, 10 వేల రూపాయలు నగదు ప్రోత్సాకాన్ని స్వీకరించిన నందీష్ ను బుధవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ పాలకుర్తి నియోజకవర్గం బీసీ సంక్షేమ బాలుర వసతి గృహానికి చెందిన నందీష్ జనగామ జిల్లా నుండి ఎంపికై సీఎం ప్రతిభా పురస్కారాన్ని పొందడం అభినందనీయమన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో, గురుకుల విద్యాలయాల్లో విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థినీ విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ చార్జీలు 40 శాతానికి పెంచి ప్రోత్సహిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకొని, విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంలో ఉంటూ సిద్ధార్థ విద్యాలయంలో చదువుతూ విద్యలో ప్రతిభను కనబరిచి 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో అధిక మార్కులు సాధించేందుకు కృషిచేసిన సిద్ధార్థ విద్యాలయం ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్, కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ తో పాటు ఉపాధ్యాయులను అభినందించారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు విద్యలో రాణించాలని, వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాలయం ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ లతోపాటు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# నాణ్యమైన విత్తనాలు, అధిక దిగుబడి విధానంపై అవగాహన సదస్సు

**● రైతుల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం**

**● పాల్గొన్న వ్యవసాయ అధికారులు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని మద్దికుంట రైతు వేదికలో నాణ్యమైన విత్తనాలు,అధిక దిగుబడి పై అవగాహన సదస్సు చేపట్టినటువంటి ప్రజా ప్రభుత్వం. రైతులు అధిక దిగుబడి తీయాలని ప్రజా ప్రభుత్వం రైతుల కోసం నాణ్యమైన విత్తనాలు అందజేయాలని ప్రతిష్టాత్మకంగ నిర్ణయం తీసుకోవడంతో ప్రతీ మండలంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మద్దికుంట రైతులతో అవగాహన కల్పించాలని ఈ సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి,జిల్లా జె డైరెక్టర్ శివప్రసాద్, ఏడి వెంకటలక్ష్మి, ఏవో రమేష్, సైంటిస్టు, అగ్రికల్చర్ బృందం రైతులకు వరి కంది విత్తనాలను ఏ విధంగా ఉపయోగించాలో ఏ రకమైన ఎరువు ఉపయోగించాలో సరైన టైమ్ కి పంటకి అందించి వాటిని తిరిగి రైతులకు విత్తనాలుగా మార్చి ఉపయోగపడేలా పండించాలని అధిక దిగుబడి చేయాలని సి డి సి చైర్మన్ అధికారులకు సూచన చేశారు మండలంలో కానీ జిల్లాలోని పత్తి పంట ఎక్కువగా సాగు చేస్తారు. పత్తి విత్తనాలు కూడా నాణ్యమైన విత్తనాలు అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల ప్రజలు పాల్గొన్నారు.









# "ఇది బదిలీ కాదు, కంటితుడుపు చర్య!"

**- మహేందర్ కేసులో పోలీసుల తీరుపై దళిత సంఘాల ధ్వజం**

**హుజురాబాద్,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** బత్తుల మహేందర్ ఘటనలో పోలీసుల తీరుపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. హుజురాబాద్‌లో నేడు సమావేశమైన నాయకులు, న్యాయవాదులు ఎస్సై భార్గవ్, కానిస్టేబుల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుల్స్‌ను కేవలం సిపి ఆఫీసుకు అటాచ్ చేయడం 'కంటితుడుపు చర్య' తప్ప, నిజమైన శిక్ష కాదని మండిపడ్డారు."నిర్మల్‌లో రైతును ఈడ్చుకెళ్లిన ఏఎస్ఐని 24 గంటల్లో సస్పెండ్ చేశారు. మరి మహేందర్ కేసులో 20 రోజులు గడిచినా ఎందుకు చర్యలు లేవు? పోలీసులకు చట్టం వర్తించదా?" అని దళిత సంఘాల నాయకులు ప్రశ్నించారు. మహేందర్‌పై కేసు నమోదు చేసినప్పుడు, అతడిని కొట్టిన పోలీసులపై ఎందుకు కేసు పెట్టరని నిలదీశారు.తక్షణమే బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని దళిత సంఘాలు హెచ్చరించాయి. ఈ సమావేశంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ సంపత్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, ఇతర దళిత సంఘాల నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్...

● రెవెన్యూ అధికారులు డిలిమిటేషన్ను శాస్త్రీయబద్ధంగా జరుగలేదు అని తెల్చిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ....




**కరీంనగర్ టౌన్, జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్... రెవెన్యూ అధికారులు డిలిమిటేషన్ను శాస్త్రీయబద్ధంగా జరుగలేదని తెల్చిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, హరిశంకర్ మాట్లాడుతూ..60 డివిజన్లను 66 డివిజన్లుగా శాస్త్రీయత లేకుండా ముసాయిదా తయారు చేశారని ఇందుకోసం టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు చివరకు ఐఏఎస్ అధికారులను సైతం తప్పుదారి పట్టించారు.దీని వెనుక ఎవరున్నారో అధికారులు చెప్పాలి, డివిజన్ లలో లేని ఓట్లను కలిపి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని, సాంకేతికత ఎంత పెరిగినా బౌండరీస్ సరిగ్గా ఏర్పాటు చేయలేదు దీని పై కేంద్రమంత్రి బండి సంజయ్... రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్లు సమాధానం చెప్పాలి.మున్సిపల్ అధికారులు ఏర్పాటుచేసిన ముసాయిదా జాబితా చూస్తే ఆశ్చర్యంగా ఉంది టౌన్ ప్లానింగ్ అధికారులకు నగరంపై పట్టు లేనట్టుగా కనిపిస్తోందని, అధికారులు తయారుచేసిన తప్పుడు ముసాయిదా జాబితా పై ఐఏఎస్ అధికారులు గుడ్డిగా ఎలా సంతకం చేశారో అర్థం కావడం లేదు.ముసాయిదా జాబితాలో పారదర్శకత కొరవడింది వంద ఫీట్ల రోడ్డు మరియు 60 ఫీట్ల రోడ్లు హద్దులుగా డివిజన్ లను విభజించాలి కానీ ఎక్కడా ఫాలో అయినట్టు కనిపించడం లేదు, కాంగ్రెస్ బిజెపిలకు ఓటమి భయం పట్టుకుంది, బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్ గొప్ప నగరంగా అభివృద్ధి చెందింది.2020 మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి 13 గెలిస్తే కాంగ్రెస్ సున్నా స్థానాలకు పరిమితమైందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు సున్నా బిజెపి సింగిల్ డిజిట్ కే పరిమితమవుతుంది, ఇచ్చిన హామీలు అమలు చేయాలేని ఘనత కాంగ్రెస్ ది శాస్త్రీయంగా ఉన్న డివిజన్లను ఎందుకు డిస్టర్బ్ చేశారు, అధికారులు మీరు తప్పు చేస్తే మేము కోర్టును ఆశ్రయిస్తాం, సిస్టంలో కొల్లాప్సి చేసేందుకే ఈ డీలిమిటేషన్ తప్పుడు ముసాయిదాపై కలెక్టర్ ని కలిసి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతాం, స్పందన లేకపోతే కోర్టును ఆశ్రయిస్తాం, ఈ ఎన్నికల్లో బల్దియాపై ఎగిరేది బిఆర్ఎస్ జెండానే 45 పైగా సీట్లను గెలుచుకుంటాం, కాంగ్రెస్ దళితులను చిన్నచూపు చూస్తుంది... నగరపాలక సంస్థ విడుదల చేసిన జాబితాలో ప్రతి డివిజన్లో 5000 ఓటర్లు ఉన్నట్టు చూపించినారు కానీ వారు చూపించిన ఇంటి నెంబర్ల ప్రకారం ఓటర్ లిస్టును పరిశీలించగా కొత్తగా వారు తెలిపిన 20 డివిజన్ లో 3000 మరో డివిజన్ 63 లో 2000 ఓట్లు మాత్రమే ఉన్నాయి 62 డివిజన్లో 8250 ఓట్లు ఉన్నాయి ఈ విధంగా 66 డివిజన్లో వారు చూపించిన ఓటర్ లిస్టు కు ఇప్పుడు కరీంనగర్ లో అందుబాటులో ఉన్న ఓటర్ లిస్టుకు ఎక్కడ కూడా పొంతన కలవడం లేదు, ప్రభుత్వం మరి అధికారులు తూతూ మంత్రంగా రాత్రికి రాత్రి వారికి నచ్చిన విధంగా డివిజన్లను డిలిమిటేషన్ చేసి ప్రజలను నాయకులను అయోమయానికి గురి చేస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆమోదం పొందిన ఏదైనా ఏజెన్సీ తోని డీలిమిటేషన్ ప్రక్రియ చేపించవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, సుధాగోని మాధవి కృష్ణ, ఏదుల రాజశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, నక్క పద్మ కృష్ణ, సదానంద చారి, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ల అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, ఆరె రవి గౌడ్, కొత్త అనిల్, జెల్లోజి శ్రీనివాస్, కర్రె అనిల్, దుద్దేల ప్రశాంత్, ఈసారి జశ్వంత్, గూడెల్లి రాజకుమార్, జగన్, ఇర్ఫాన్, మేచినేని పవన్, మరియు మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మాజీ సర్పంచులు ఊరడి మల్లారెడ్డి, సంపత్ రావు, సత్తినేని శ్రీనివాస్, ఒడ్నాల రాజు, నాగుల కిరణ్, అనుమండ్ల ఉమా శంకర్, మాజీ ఎంపీటీసీలు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తొర్రూరు బస్టాండ్ లో రెచ్చిపోతున్న దొంగలు?.

● రోజుకో దొంగతనం జరిగిన ఎవరు పట్టించుకుంటున్నారని ప్రశ్నిస్తున్న ప్రయాణికులు

● బస్టాండ్లో పోలీసుల ఫిర్యాదుల సెంటర్ను ఏర్పాటు చేయాలి





**తొర్రూర్ ప్రతినిధి, జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని బస్టాండ్లలో దొంగతనాలు తరచూ జరుగుతూనే ఉన్నవి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని టీ జి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ లో ఈ మధ్యకాలంలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే సరైన పాయింట్ల వద్ద కెమెరాలను ఏర్పాటు చేయలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం బస్టాండ్ లో మహిళల బంగారు ఆభరణాలను దొంగలు టార్గెట్ చేయగా గత రెండు మూడు రోజుల నుండి సెల్ఫోన్ దొంగతనాలు ఎక్కువ అయ్యాయని దొంగలు రోజుకో సెల్ఫోన్ దొంగలించు కపోతున్నప్పటికీ పోలీస్అధికారుల పర్యవేక్షణ సరిగా లేనందున దొంగలు రెచ్చిపోతున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల వద్ద దొంగలించిన సొమ్మును దొంగలించబడిన విషయాన్ని ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేస్తే పోలీస్ స్టేషన్ కు వెళ్ళమని సలహా ఇస్తున్నారని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ కు పోలీస్ స్టేషన్ దూరంగా ఉండటంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు వారి సామాన్లు అక్కడికి వదిలేసి పోలీస్ స్టేషన్ కు వెళ్లడం సాధ్యం కాదని ప్రయాణికులు అంటున్నారు. తొర్రూరు బస్టాండ్ లో తరచూ దొంగతనాలు హనుమకొండ, హైదరాబాద్, ఖమ్మం,సూర్యాపేట ఈ పాయింట్ల వద్ద దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని అంటున్నారు.వచ్చే పది రోజులలో పాఠశాలలు,కాలేజీలు పున ప్రారంభం కానున్నాయని ఆ సమయంలో రద్దీ పెరగడంతో మరి ఎక్కువ దొంగతనాలు జరిగే అవకాశాలు లేకపోలేదని ప్రయాణికులు అంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకొని పోలీసుల ఫిర్యాదుల సెంటర్ ను నెల రోజులపాటు తొర్రూరు బస్టాండ్ లో ఏర్పాటు చేసే విధంగా చూడాలని కోరుతున్నారు.

# ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులు హైకోర్టు చర్యలు చేపట్టాలి



**కరీంనగర్ టౌన్, జూన్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని వావిలాలపల్లెలో ఒంటెల సుమ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి వారి అనుచరులు సెప్టెంబర్ 2022 సంవత్సరంలో భూమిని ఆక్రమించటంలో భాగంగా నిబంధన వ్యతిరేకంగా పేలుడు పదార్థాలను వినియోగించి పెద్ద పెద్ద బండారాలను పేల్చడం జరిగింది. పేలుళ్ల వల్ల రమాదేవి కుటుంబానికి నష్టం వాటిల్లగా దానిపై న్యాయం చేయకపోగా వారిపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరించడం జరిగింది. ఫిర్యాదుదారులపై కేసులు పెడతామంటూ రమాదేవి కుటుంబ సభ్యులపై వేధిస్తూ అనేక రకాలుగా భయభ్రాంతులకు గురి చేశారు. వారి ఇంటి పై అక్రమంగా నిర్మాణాలు చేసి కూల్చుతూ దౌర్జన్యం చేస్తూ అరాచకాలు ఏదేచ్ఛగా జరుగుతూనే ఉన్నాయి. వీటన్నింటికీ ప్రధాన కారణం ఒంటెల సుమ సత్యనారాయణ రెడ్డిపై వారు ఫిర్యాదు చేయడమే. ఫిర్యాదులు వెనక్కి తీసుకోవాలని తీవ్రంగా వేధింపులు దౌర్జన్యాలు అరాచకాలు జరుగుతున్నవి పోలీసు చర్యలు తీసుకపోగా బాధితులపైనే అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం తో పాటు, రెవెన్యూ, మున్సిపల్,అధికారులకు అనేక ఫిర్యాదులు చేశారు. ఆయనను స్పందించకపోవడంతో అనేకసార్లు ప్రజావాణిలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యపై ఫిర్యాదు చేసి పరిష్కరించాలని కోరారు. స్పందించనీ అధికారులు నిబంధనలకు వ్యతిరేకంగా పేలుళ్లు జరపడం, రామాదేవి కుటుంబం పై వేధింపులు ఇంటిపై అరాచకాలు ఇంటి హద్దుల చెరిపివేత ఇంటిపై అక్రమ నిర్మాణాలు దౌర్జన్యాలు దాడులు వల్ల తీవ్రంగా వేధింపులు జరుగుచున్నవి. వీటన్నింటిని ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగం తో పాటు రాష్ట్ర యంత్రంగానికి గవర్నర్కు పలుమార్లు ఫిర్యాదు చేశారు. ఆయనప్పటికిని వారి వేధింపులు ఏదేచ్ఛగా సాగుతున్నవి. 9 ఆగస్టు 2024 రోజున రమాదేవి ఇంటిపై సుమ , సత్యనారాయణ రెడ్డి, మహిళలు,పోలీసులు వారి అనుచరులు దాడి చేసి హతమార్చే ప్రయత్నం చేశారు. ఇంటి ఆవరణంలోకి ప్రవేశించి నానావిధాలుగా బీభత్సం సృష్టించి ఇంట్లో ఉన్న చెట్లను కొట్టేస్తు విలువైన వస్తువులను పత్రాలను తీసుకెళ్లి పోయారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా మరుసటి రోజు సిఐ జాన్ రెడ్డి ఏసీపి నరేందర్ విచారణ చేపట్టి ఆధారాలు సేకరించి రాజీ కుదుర్చుకోవాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించి వెళ్ళిపోయారు. పై విశాలాన్నింటిని పోలీసులు రెవెన్యూ మునిసిపల్ ఆటవి శాఖా అధికారులకు రాష్ట్ర కార్యదర్శులు ముఖ్య కార్యదర్శి గవర్నర్కు ఫిర్యాదు చేసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. అనేకసార్లు పోలీసులు రెవెన్యూ అధికారులు మునిసిపల్ అధికారులు పరిశీలించి ఆధారాలు సేకరించి చర్యలు చేపట్టలేదు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి ఫిర్యాదు చేయగా స్పందించిన న్యాయమూర్తి రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ద్వారా పూర్తి వివరాలు జిల్లా పోలీసు అధికారి కోరగా ఇప్పటి వరకు నివేదిక ఇవ్వలేదు. ప్రజాస్వామ్య దేశంలో సామాన్యులకు న్యాయం జరిగే విధంగా చట్టాలు ఉన్నప్పటికీ వాటిని అమలు జరగట్లేదని పై విషయం ద్వారా తెలుస్తుంది. పేలుళ్ల తదానంతరం రమాదేవి కుటుంబ సభ్యులపై వారి వేధింపులు అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు దౌర్జన్యాలు ఇంటి హద్దుల జరిపివేత అట్రాసిటీ కేసు పెడతామంటూ అనేక విధాలుగా వేధింపులు విషయాలన్నింటినీ ఎప్పటికప్పుడు ఫిర్యాదు చేసి మానవ హక్కుల సంఘాలు, కుల సంఘాలు న్యాయవాదులు, మహిళా సంఘ నిజనిర్ధారణ చేసి బహిరంగంగా అధికారులను ప్రశ్నించినప్పటికిని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి బాధ్యత రహితంగా ఉన్నారు. దంపతులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలమైన వ్యక్తులు కావడం చేత అధికారులపై తీవ్ర ఒత్తిడి ఉందని తెలుస్తుంది. ప్రజాస్వామ్య దేశంలో సామాన్య వృద్ధురాలు అయినా రమాదేవి అలసిపోయినది. కావున వెంటనే హైకోర్టు చర్యలు చేపట్టాలని పలువురు కోరుచున్నారు.





# సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**హనుమకొండ, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా పాలన-పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా బుధవారం 50 వ డివిజన్ హంటర్ రోడ్డు, విష్ణు ప్రియ గార్డెన్స్ విద్యుత్ నగర్ లో రూ.15 లక్షలతో కాలనీలో అంతర్గత రోడ్లు, సీసీ, డ్రైనేజీ నిర్మాణ పనులను శంకుస్థాపన, నీలిమ జంక్షన్ నుంచి తెలంగాణ జంక్షన్ వరకు రూ.43.00 లక్షలతో నిర్మాణం పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతక ముందు స్థానికంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.శంకుస్థాపన చేసిన పనులను సత్వరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.స్థానిక కాలనీ వాసులు జంక్షన్ వెడల్పు చేయాలని కోరగా.., అధికారులు వాటిని పరిశీలించి కావాల్సిన అనుమతులు,విది విధానాలను రూపొందించాలని సూచించారు. వరంగల్ నగర సుప్రసిద్ధ ఆలయం భద్రకాళి అమ్మవారి వేద పండితుల కోసం నూతనంగా నిర్మించ తలపెట్టిన వేద పాఠశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నటుడు అశోక్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన అభిమాని

**గోదావరిఖని:జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమేజింగ్ స్టార్ అశోక్ వేముల జన్మదినం సందర్భంగా గోదావరిఖని సప్తగిరి కాలనీ కి చెందిన డైరెక్టర్ ప్రొడ్యూసర్, యాక్టర్ కొల్లురి ప్రసాద్ శారద నగర్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మంగళవారం రక్తదానం చేశారు. హీరోగా విభిన్నమైన పాత్రలు పోషించి మెప్పించి యూట్యూబ్ చరిత్రలోనే ఎన్నో అద్భుతమైన వేషధారణలతో అలరిస్తు ఒక ప్రొడ్యూసర్ గా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎందరో నటీనటులకు, డైరెక్టర్ల కు అవకాశాలు కల్పించిన గొప్ప మనసున్న అశోక్ వేముల అమేజింగ్ స్టార్ జన్మదిన సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ ను పలువురు అభినందించారు.




# దశాబ్దాల కలను నెరవేర్చిన యువనేత ఒడితల ప్రణవ్ బాబు





**హుజురాబాద్, జూన్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ ప్రజల దశాబ్దాల కలను యువనేత ఒడితల ప్రణవ్ బాబు నెరవేర్చారు. స్మశాన వాటిక లేక గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, దాని నిర్మాణానికి అయ్యే ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చిన ప్రణవ్ బాబు, ఆ మాట నిలబెట్టుకుంటూ పనులకు శ్రీకారం చుట్టారు.తుమ్మనపల్లి గ్రామంలో స్మశాన వాటిక లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడంలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గ్రామస్తులు ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. స్వయంగా గ్రామాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. స్మశాన వాటిక ఆవశ్యకతను గ్రహించిన ప్రణవ్ బాబు, దాని నిర్మాణానికి అయ్యే ఖర్చంతా తానే భరిస్తానని, అభివృద్ధి లోనూ భాగస్వామ్యం అవుతానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం, ప్రణవ్ బాబు నేడు స్మశాన వాటిక నిర్మాణ పనులను ప్రారంభిం చారు. ఆయన స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ, చెప్పిన సమయానికి పని పూర్తి చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ పరిణామం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. గతంలో అనేక మంది నాయకులకు విన్నవించినా తమ సమస్యను ఎవరూ పట్టించుకోలేదని, కానీ ప్రణవ్ బాబు ప్రత్యక్షంగా వచ్చి, ప్రజల కష్టాలను చూసి చలించి, స్మశాన వాటిక నిర్మిస్తానని మాట ఇచ్చి పనులు చేపిస్తుండడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హుజురాబాద్ నియోజకవర్గంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు ప్రణవ్ బాబు మాత్రమేనని గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు.

# రెవెన్యూ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి: కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం





**హుజురాబాద్, జూన్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లావ్యాప్తంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం హుజురాబాద్ మండలం కనుకులగిద్దె గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం గ్రామ రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు. భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. సదస్సుల్లో వచ్చిన దరఖా స్తులను పక్కాగా రికార్డు చేసి, తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని, భూ సమస్యలున్న ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. కనుకులగిద్దె గ్రామానికి చెందిన అర్జీదారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న కలెక్టర్, దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను పరిశీలించి, సమస్యల వారీగా అర్జీలను విభజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, తహసిల్దార్ కనకయ్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో సేవలందించాలి

- హుజూరాబాద్ ఆసుపత్రిలో కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలు





**హుజూరాబాద్, జూన్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రోగులకు మానవతా దృక్పథంతో సేవలందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, టీఫా స్కాన్ మిషన్ కొనుగోలును పరిశీలించాలని, అలాగే 'ఆరోగ్య మహిళ' క్యాంపును వెంటనే ప్రారంభించాలని వైద్యాధికారులకు సూచించారు. కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగులు, గర్భిణీలు, బాలింతలతో మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యత, సాధారణ ప్రసవాల ఆవశ్యకతను వివరించారు. సమీక్ష సమావేశంలో సిబ్బంది ఖాళీల వివరాలు సమర్పించాలని, ఉచితంగా లభించే మందుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. నవజాత శిశువులు, పిల్లల సంరక్షణ పట్ల జాగ్రత్తగా ఉండాలని, 108 సేవలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్శనలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో ముమ్మర పారిశుద్ధ్య ఉద్యమం: మామిండ్ల వాడలో స్వచ్ఛతకు సై





**హుజూరాబాద్, జూన్ 04 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ పట్టణాన్ని నివాసయోగ్యమైన, స్థిరమైన, పర్యావరణ అనుకూల నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం రోజు 16వ, 17వ వార్డులలోని మామిండ్ల వాడ ఏరియాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కాలనీలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. అలాగే, వర్షాల వల్ల వరదనీరు మురికి కాలువల నుండి రోడ్లపైకి రాకుండా ఉండేందుకు కాలువల్లో పేరుకు పోయిన పూడిక మట్టిని తొలగించారు. అంతేకాకుండా, రోడ్లపై వాహనాలకు అడ్డుగా ఉన్న మొరం, ఇసుక కుప్పలను జేసీబీలతో తొలగించారు. ఈ పారిశుద్ధ్య కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్. సుధాకర్, జూనియర్ సహాయకులు రవీందర్, రాజయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు రొంటాల సుధీర్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్, మెప్మా ఆర్పీలు మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మరోమారు కోరలు చాస్తోన్న కరోనా



ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్... మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే దేశంలో నాలుగువేల కేసులు నమోదైనట్లు సమచారం. అలాగే మరణాలుకూడా నమోదవుతున్నాయి. ఇది అంత డేంజర్ కాదంటున్నా తీవ్రతను తక్కువ చేయడానికి లేదు. అలాగే తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. ఈ వేరియంట్లు- అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ... అప్రమత్తంగా వుండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో... ఇప్పుడే చెప్పలేము. మున్ముందు దీని తీవ్రత తెలియనుంది. పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినా కరోనా మానవాళిని వణికించింది. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి. పరిశుభ్రత, పరిసరలాల శుభ్రత వంటివి ప్రధాన ఆయుధంగా గుర్తించాలి. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడు తున్న తరుణంలో... రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాల్సి ఉంది. అలాగే ప్రజలను అప్రమత్తం చేయల్సిన అవసరం ఉంది. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా తీసుకుని ప్రజలు మసులకుంటే మంచిది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే... అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే వైరస్‌లు వస్తూ పోతుంటాయి. మనం జాగ్రత్తలు తీసుకుంటూ జీవత గమ్యాన్ని సాగించాల్సి ఉంది. ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు ఇంకా మెదలుతూనే వున్నాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ... మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి... కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది. కరోనా ప్రభావం ఎంతకాలం ఉంటుందన్న దానికి సమాధానం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగిస్తోంది. కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా పయనిస్తామా అన్న ఆందోళన కలుగుతోంది. కరోనా తీవ్ర రూపం దాల్చి, మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భారత్ లాంటి దేశాలు అతలా కుతలం అవుతాయ. ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి. గత రెండు వేవ్‌లలో వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతిన్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పని పరిస్థితిని చూశాం. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీయవచ్చని ఇప్పటికే అనుభవంలోకి వచ్చింది. కరోనా నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి ప్రవేశించిన సందర్భాన్ని చూశాం. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని ఒకవైపు..జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజల జీవితాలను భయాందోళనలోకి నెడుతోంది. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో తాజా కరోనా వ్యాప్తి ఆందోలన కలిగించేదే. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచనే అవుతుంది. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ కొత్త రకం వైరస్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. అయితే గతంలో తీసుకున్న ముందు జాగ్రత్తలే ఇప్పుడు కూడా తీసుకుంటే మంచిది. మాస్కులు ధరించడం, దూరం పాటించడం, పరిశుభ్రతకు పెద్దపీట వేయడం వంటివి ఎల్లవేళలలా అవసరమని గుర్తించాలి.

# బాలు స్వరం వినని లోగిలి లేదేమో



- తెలుగువారింట నిత్యం ఆయన స్వరాలే
- జయంతి సందర్భంగా నివాళి



**నెల్లూరు,జూన్4:** గానగంధర్వుడి గళం వినిపించని రోజు...మనం ఆయన పాటలు పాడుకోని ఉదయం ఉండదేమో. నిత్యం సంకీర్తనలా బాలసుబ్రమణ్యం మన జీవితంలో చెరగని ముద్రవేశారు. 1946, జూన్ 4న నెల్లూరు జిల్లా కోనేటమ్మ పేట గ్రామంలో సాంబమూర్తి, శకుంతలమ్మ దంపతులకు రెండో సంతానంగా జన్మించారు. ఇంజనీర్ కావాలనుకున్నారు. కానీ తండ్రి కోరిక మేరకు గాయకుడయ్యారు. ఎస్పీ బాలు తండ్రి సాంబమూర్తి హరికథా కళాకారుడు. ఆయన భక్తిరస నాటకాలూ ప్రదర్శిస్తూండేవారు. అలా బాలుకి చిన్ననాటి నుంచే సంగీతం మీద ఆసక్తి.. అనురక్తి పెరిగాయి. దీంతో ఆయనకి తండ్రే తొలి గురువు అయ్యారు. ఐదేళ్ల వయసులో భక్త రామదాసుః నాటకంలో తండ్రితో కలిసి బాలు నటించారు. అలా మొదలైన బాలు సీంగీత ప్రయాణం అప్రతిహతంగా సాగింది. కరోనా మహమ్మారి రాకతో బాలు అనంత లోకాలకు వెళ్లారు. బాలు జయంతి సందర్భగా ఆయనను స్మరించుకోవడం ఓ మంచి అవకాశం. వెండితెర తెలుగు పాటపై ఆయనది చెరగని ముద్ర. ఐదు దశాబ్దాలకు పైగా 40 వేల పైచిలుకు పాటలు పాడిన బాలూ మనందరి ఇంటి వెలుగయ్యారు. ఘంటసాల మాస్టార్ తరవాత ఇంతగా ప్రాచుర్యం పొందింది బాలు మాత్రమే. .. ప్రతినిత్య ప్రవాహంగా.. అనేక భాషల్లో...అనేక యాసల్లో.. బాలు గానామృతం మార్మోగుతూనే ఉంది. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం.. ఎస్.పి.బాలు.. భౌతికంగా దూరమైనా ... అమరంగా.. ఆ పాత మధురంగా... ఆ గాన గంధర్వం.. అలరిస్తూనే ఉంటుంది. ఆయన గాత్రం నిత్య యవ్వనంతో చివరివరకూ తొణికిసలాడుతూనే ఉంది.. అన్ని రకాల పాటలు పాడగలగడం ఆయనకున్న ప్రత్యేకత. 50 వసంతాలుగా వేలాది పాటలను తన స్వరంలో మాధుర్యాన్ని చిలికించి పలికించారు. అదే ఆయనకు తిరుగులేని అవార్డు. బాలసుబ్రహ్మణ్యం గాయకుడి మాత్రమే కాదు.. నటుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా.. బహుముఖ ప్రజ్ఞాశాలి.. ఆయన భౌతికంగా దూరమైనా.. ఆయన స్వరం ఎప్పటికీ సజీవంగా నిత్యం అలరారుతోంది. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం తెలుగు సినీ సంగీతంలో ఓ ఆణిముత్యం. ఘంటసాల తరువాత అంత స్థాయిలో పేరొందిన ఏకైక గాయకుడు బాలు. కథా నాయకుల గొంతుకు తగినట్లు- తన గాత్రం వారి స్వరంలో పాడడం ఆయనకున్న టాలెంట్. చాలామంది నటులకు ఆయన వారి హావభావాలకు, నటనా శైలులకు అనుగుణంగా పాటలు పాడి జీవం పోశారు. ఘంటసాల అతి చిన్న వయసులో మరణించడంతో తెలుగు సినిమా పాటలకు లోటు ఏర్పడింది. ఆ ఖాళీని ఎస్పీ బాలు పూడ్చారు. ఆయన తన గళంతో పాత్రలకు ప్రాణం పోశారు. బాలు సినీ జీవితం ఃశంకరాభరణంః సినిమాతో పూర్తిగా మారిపోయింది. అప్పటివరకు మాస్ గీతాలకే పరిమితమైన బాలు.. ఈ సినిమాలో సాంప్రదాయ సంగీతాన్ని సైతం అద్భుతంగా పాడగలరని నిరూపించుకున్నారు. సంగీత పండితుల ప్రశంసలను పొందారు. ఆయన పాటలు పాడడమే కాదు... పాటలకు బాణీలు కట్టేవారు. పాత్రలకు డబ్బింగ్ చెప్పారు. కెమేరా ముందుకొచ్చి నటించారు. మంచి కథలకు నిర్మాతయ్యారు. ప్రతిభావంతులైన కొత్తతరం గాయనీ గాయకులను వెలికితీసి, మెరుగుపెట్టి మట్టిలోని మాణిక్యాలను వెలుగులోకి తెచ్చారు. అందుకే, భారతీయ సినీ నేపథ్య గాయకుల్లో బాలూది ఓ ప్రత్యేక చరిత్ర.